# అవినీతి మయం..

# కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ కార్యాలయం



- ❑ తహసిల్దార్‌ను అరెస్ట్ చేస్తారా లేదా?
- ❑ కబ్జాదారులతో అధికారుల కుమ్మక్కు
- ❑ భారీగా ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం
- ❑ కోట్లు గడిస్తున్న కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు
- ❑ కుత్బుల్లాపూర్ మండల కార్యాలయం వైపు దృష్టి పెట్టని రెవెన్యూ యంత్రాంగం
- ❑ కోట్లాది రూపాయల ప్రభుత్వం భూములు మాయం
- ❑ గాజులు రామారం సర్వే నెంబర్ 335 లో ఏమి జరుగుతుంది?
- ❑ జరా దేఖో కలెక్టర్‌జీ కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ కథా కమామీషు

**కుత్బుల్లాపూర్ - మార్చి 16:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో ప్రభుత్వ స్థలాలను కబ్జాదారులు దోచుకుంటున్నా, రెవెన్యూ అధికారులు మాత్రం నామాంగా చర్యలు తీసుకుంటూ అందినంత దండుకుంటున్నారు దండుకుంటున్నారు. దీంతో వందల ఎకరాల ప్రభుత్వ స్థలాలు కబ్జాదారుల పరం అయ్యాయి. కబ్జాదారుల కార్లలోనే రెవెన్యూ అధికారులు తిరగడం చూస్తే పరిస్థితి ఏ తీరుగా ఉందో అర్థం అవుతుంది.

గాజులరామారం పరిధిలో ప్లాటుకు 3000 వేల రూపాయల వంతు న రెవెన్యూ అధికారులకు మామూళ్ళు ముట్టాయని కలెక్టర్ ఎంక్వయిరీలోనే తేలడం చూస్తే కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారుల తీరు మారడం లేద్. సూరారం ప్రధాన రహదారి ప్రక్కన ప్రైవేటు భవనంలో రెవెన్యూ కార్యాలయం ఉన్నప్పుడు కార్యాలయానికి ఎదు రుగానే దిల్ సంస్థకు కేటాయించిన స్థలాన్ని కబ్జాదా రులు ప్లాట్లు చేసుకొని అమ్ముకున్న చోద్యం చూశారు. ఆ తర్వాత పాక్షికంగా చర్యలు తీసుకొని వదిలేశారు. దీంతో దిల్ సంస్థకు చెందిన స్థలం కబ్జాదారుల పరమైంది. రెవెన్యూ అధికారులకు కబ్జాదారుల నుండి భారీగా ముడుపులు ముట్టినట్లు సమాచారం. ఇలాంటి పరిస్థితులే ఎక్కడ చూసినా కనిపిస్తాయి. ఎక్కడ ప్రభుత్వ స్థలం ఉన్న రెవెన్యూ అధికారులే కబ్జాదారులను పురమాయించి కబ్జాలు చేయించి వాటాలు పంచుకుంటు న్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. కుత్బుల్లాపూర్ పరిధిలో దాదాపు ప్రభుత్వ స్థలాలన్నీ రెవెన్యూ అధికారుల కనుసన్న ల్లో నే జరుగుతున్నాయని సర్వత్రా ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందులో భాగంగానే కుతుల్లాపూర్ రెవెన్యూ కార్యాలయాన్ని ప్రజలకు దూరంగా గాజుల రామారం కబ్జాదారులకు దగ్గరగా, బిల్డర్ల చే, కబ్జాదారుల చే కట్టించారని సమాచారం. ఇప్పటికి కూడా అనేక ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలు కబ్జాదారుల చేతిలో ఉన్నాయి.. పెట్ బషీబాద్, శివాలయ నగర్, సూరారం, గాజుల రామారం, జగద్గిరిగుట్ట, చింతల్ తదితర ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలు కబ్జాదారుల పాలు కావటం జరిగింది. వందల ఎకరాలు కబ్జాలకు గురైన రెవెన్యూ అధికారులు మాత్రం పరిరక్షించిన పాపాన పోలేదు. చెరువులు కాలువలు కూడా ఆక్రమణకు గురైనా చోద్యం చూస్తూ ఇరి గేషన్ అధికారుల పరిధి అని తప్పుకున్నారు. సూరారం లో లింగ చెరువు కట్ట కింద భారీ భవనాలు వెలసిన పట్టించుకునే పరిస్థితి లేదు. కుత్బుల్లాపూర్ పరిధిలో భారీగా ప్రభుత్వ స్థలాలు ఉండటంతో రెవెన్యూ అధికారులు ఇక్కడే పని చేసేందుకు ఇష్టపడతారు. కుతుబుల్లాపూర్ రెవెన్యూ అధికారులు దాదాపు దండుకోటమే పనిగా పెట్టుకున్నారు. కానీ వివిధ పనులకు కార్యాలయానికి వచ్చే వారిని తిప్పించడం సక్రమంగా పనులు చేయకపోవడం, అసలు కార్యాలయంలోనే అధికారులు లేకపోవడం చూస్తే వీరి పని తీరు చెప్పకనే తెలుస్తుంది. నెహ్రూ నగర్, గ్రేవ్ యార్డ్, ట్రక్ పార్కింగ్ పక్కన కొందరు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి, వేరే సర్వే నెంబర్ వేసి ఆక్రమించి ఇళ్ళు కట్టుకోవడం, జరిగింది. కొందరు ఫిర్యాదు చేసినప్పటికీ కబ్జాదారులతో లాలూచీపడిన కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తూ సర్వేలకే పరి మితమయ్యారని, ఈ విషయంలో వారికి భారీ మొత్తం ముట్టాయని సమాచారం గాజుల రామారం పరిధి సర్వేనెంబర్ 335లో కాపు సంక్షేమ సంఘం కోసం 2000 గజాల స్థలాన్ని కేటాయించారు. ఈ స్థలం విషయంలో కలెక్టర్ లెటర్ ఆధారంగా స్థలాన్ని సర్వే చేసి సంబంధికులకు అప్పగించడం జరిగింది. దీంతో వారు ఒక గది కాంపౌండ్ వాల్ నిర్మించగా స్థలాన్ని ఇచ్చిన తహసిల్దారే నిర్మాణాన్ని కూల్చివేయడం జరిగింది. ఈ వ్యవహారంలో కూడా తాసిల్దార్ భారీగా దండుకుంటున్న ట్లు సంబంధీకు ఆరోపణలున్నాయి. ఇటువంటి అనేక అవకతవకలు జరిపే కుతుబుల్లాపూర్ రెవెన్యూ అధికారులు పెద్ద మొత్తంలో దండుకుంటున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. తాజాగా, కుత్బుల్లాపూర్ తహసీల్దార్ అరెస్ట్కు రంగం సిద్ధమౌతున్నట్టు తెలుస్తోంది. కోట్ల రూపాయల విలువజేసే ప్రభుత్వ, ప్రైవేట్ భూముల బదలాయింపుల్లో పలు అవకతవకలకు పాల్పడినట్టు ఆయనపై ఆరోపణలు వచ్చాయి. గాజుల రామారం ప్రాంతంలోని పలు భూముల విష యంలో తప్పుడు పత్రాలు జారీ చేసినట్టు నిర్ధారణకు రావడంతో జగద్గిరిగుట్ట పోలీసులు తహసీల్దార్‌ను అరెస్ట్ చేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తుంది. ప్రగతినగర్ సమీపంలోని మిథిలానగర్లోని నాలా కన్వర్షన్లో పలు అవ కతవకలు జరిగినట్టు ఆరోపణలు రావడంతో తహసీల్దా ర్‌ను ప్రభుత్వం విచారణకు ఆదేశాలు జారీ చేసింది. గాజులరామారం లాల్సాబ్గూడ ప్రాంతంలోని సర్వేనెం బర్లు 402, 403, 422లలో యూసుఫ్గూడ ప్రాం తానికి చెందిన సుధాకర్ పేరుమీద దాదాపు 5ఎకరాల 10గుంటల భూమి ఉంది. వ్యాపారస్తుడైన సుధాకర్కు సంతానం లేదు. ఆయన భార్య కూడా చనిపోయింది. ఇటీవల కాలంలో సుధాకర్ మృతి చెందాడు. కర్నూల్కు చెందిన సుధాకర్ సోదరుని కుమారుడు తానే హక్కుదారుడిని అంటూ కర్నూల్ మండల కార్యాలయం నుంచి లీగలేర్ సర్టిఫికెట్ తీసుకువచ్చాడు. కుత్బు ల్లాపూర్ తహసీల్దార్ 5ఎకరాల 10గుంటల భూమిని అతని పేరుమీద బదిలీ చేశారు. ఈ విషయంపై అభ్యంతరం తెలుపుతూ సుధాకర్ అక్కాచెల్లెళ్లు, మరదళ్లు గొడవకు దిగారు. తప్పుడు డాక్యుమెంట్లతో భూమిని బదలాయింపు చేసిన తహసీల్దార్, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఫిబ్రవరి 8న బోరబం డకు చెందిన ధనమ్మ జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన ఇన్స్పెక్టర్ నర్సింహ దర్యాప్తు ప్రారంభించారు. మండల సిబ్బందిని వివరణ కోరుతూ పత్రాలు చూపించాలని కోరడంతో తహసీల్దార్ సెలవుల్లో ఉన్నారని ఉన్నారని సమాధానం చెప్పి తప్పించు కుంటున్నారు. రెండు నెలలుగా విధులకు హాజరు కాకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది




# నవభూమి

# తెలంగాణ

అనుబంధం

17 మార్చి ,2025 సోమవారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


# అకౌంటెంట్‌పై యాసిడ్ దాడి కేసు

# పోలీసుల అదుపులో నిందితులు



- ❑ హెూలీ పండగ రోజున హైదరాబాద్ నగరంలో దారుణ ఘటన చోటుచేసుకుంది
- ❑ సైదాబాద్ భూలక్ష్మీ మాతా ఆలయం అకౌంటెంట్ నర్సింగ్ రావుపై యాసిడ్ దాడి జరిగింది
- ❑ 'హ్యాపీ హెూలీ' అంటూ దుండగుడు అకౌంటెంట్ తలపై యాసిడ్ దాడి చేశాడు
- ❑ దీంతో అకౌంటెంట్‌కు తీవ్ర గాయాలయ్యాయి. బాధితుని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి, నిందితులు అదుపులోకి
- ❑ వెల్లడించిన సౌత్‌ఈస్ట్ డీసీపీ పాటిల్ కాంతిలాల్ సుభాష్

**హైదరాబాద్:** హెూలీ పండగ రోజున హైదరాబాద్ నగరంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. సైదాబాద్ భూలక్ష్మీ మాతా ఆలయం అకౌంటెంట్ నర్సింగ్ రావు పై యాసిడ్ దాడి జరిగింది. గుర్తు తెలియని వ్యక్తి ఆలయంలోపలికి వచ్చి 'హ్యాపీ హెూలీ' అంటూ అకౌంటెంట్ తలపై యాసిడ్ దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో అకౌంటెంట్ నర్సింగ్ రావుకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనపై బాధితుని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి.. నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి సౌత్ ఈస్ట్ డీసీపీ పాటిల్ కాంతిలాల్ సుభాష్ ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 14 వ తేదీన భూ లక్ష్మీ ఆలయంలో అకౌంటెంట్ నర్సింగ్ రావుపై యాసిడ్ దాడి జరిగిందని, ఆయన గుడిలో కూర్చుని ఉండగా గుర్తు తెలియని వ్యక్తి యాసిడ్ దాడి చేశాడన్నారు. ముసుగు ధరించిన వ్యక్తి నర్సింగ్ రావు వద్దకు వచ్చి తాను నరేష్‌గా పరిచయం చేసుకున్నాడని.. అన్నదానం గురించి నర్సింగ్ రావు వద్ద నిందితుడు సమాచారం అడిగాడని.. అదే సమయంలో అకస్మాత్తుగా నర్సింగరావు తలపై 'హెూలీ శుభాకాంక్షలు' అంటూ యాసిడ్ దాడి చేసి పారిపోయాడని తెలిపారు. దీంతో బాదితుడిని మలక్‌పేటలోని యశోద ఆసుపత్రికి తరలించారన్నారు. బాధితుడు నర్సింగ్ రావు పిర్యాదు మేరకు ఆరు పోలీస్ టీమ్‌లను ఏర్పాటు చేసి కేసు దర్యాప్తు చేపట్టామని డీసీపీ పాటిల్ కాంతిలాల్ సుభాష్ తెలిపారు. ఆరు బృందాలు 400 సీసీటీవీ ఫుటేజీలను సమీక్షించారని, వాటిని పరిశీలించగా.. నేరం చేసిన తర్వాత నిందితుడు ద్విచక్ర వాహనంపై పారిపోయినట్లు గుర్తించామన్నారు. యాసిడ్ దాడి చేసిన నిందితుడిని రాయికోడ్ హరిపుత్రగా



గుర్తించామని, గాంధీభవన్ మెట్రో స్టేషన్‌లో నేరం చేయడానికి హత్రిపుత్ర టోపీ కొనుగోలు చేశాడని, టోపీ కొనుగోలు చేయడం కోసం నిందితుడు ఫోన్ పే ద్వారా డబ్బులు చెల్లించాడని అన్నారు. ఆ ట్రాన్సాక్షన్ ద్వారా నిందితుడి ఫోన్ నెంబర్ సేకరించామని.. తద్వారా నిందితుడు హరిపుత్రను షేక్‌పేటలోని అతని నివాసంలో అరెస్ట్ చేశామన్నారు. భూలక్ష్మి ఆలయంలో పనిచేసే పూజారి రాజశేఖర్ శర్మ ఆదేశాల మేరకు తాను యాసిడ్ దాడి చేసినట్టు నిందితుడు ఒప్పుకున్నాడని, దీంతో రాజశేఖర శర్మను అదుపులోకి తీసుకుని అరెస్టు చేశామని డీసీపీ పాటిల్ కాంతిలాల్ సుభాష్ తెలిపారు. యాసిడ్ దాడి చేయడానికి హరిపుత్రతో రాజశేఖర్ శర్మ 2 వేల రూపాయలకు ఒప్పందం కుదుర్చుకున్నాడన్నారు. రాజశేఖర్ శర్మ నర్సింగరావుపై దాడి చేయడానికి వివిధ కారణాలు చెప్పాడన్నారు. నర్సింగరావు ఆలయంలో రిసిప్ట్ ఇవ్వకుండా మోసం చేస్తున్నాడని అందుకే దాడి అంటూ ఓసారి... గుడికి వచ్చే పిల్లలను దూషిస్తున్నాడని మరోసారి.. దాడికి వివిధ కారణాలను రాజశేఖర్ శర్మ చెబుతున్నాడని డీసీపీ తెలిపారు.

## వికారాబాద్ సిద్దార్ధ జూనియర్ కళాశాలలో
## 20 మంది విద్యార్థినిల అస్వస్థత పట్టించుకోని యాజమాన్యం

## ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది



**జన్నారం, నవభూమి :-** ఉత్తమ పౌరులను తీర్చిదిద్దడం లో ఉపాధ్యాయుని పాత్ర కీలకమైందని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జాడి రాజన్న అన్నారు కామేర రాజేశ్వర్- పద్మావతి ఆదివారం పిఎస్ హెచ్‌ఎం పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ పదవి విరమణ ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రభుత్వం వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగుల పదవి విరమణను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. . రాజేశ్వర్ విద్యాశాఖకు చేసిన సేవలను గురించి మాట్లాడుతూ పనిచేసిన పాఠశాలలో నర్సరీ నుంచి ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశ పెట్టి విద్యార్థుల యొక్క విద్యాభివృద్ధికి తోడ్పడ్డారని అతను చేసిన సేవలను కొనియాడారు.,ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ డి. ఏ ల లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ ఉపాధ్యాయుల పరస్పర బదిలీ ఉత్తరులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎస్ ఉద్యోగు ఉపాధ్యాయ రాష్ట్ర అధ్యక్షులు కమలాకర్ ఎస్సీ ఎస్టీ టియు రాష్ట్ర అధ్యక్షులు జాదవ్ వెంకటరావు ప్రముఖ కవి మురుమడుగుల రాజారావు, రాజేశ్వర్ ,ఎస్సీ ఎస్టీ టి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మండల అధ్యక్షులు తుంగూరు గోపాల్ జిల్లా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ప్రకాష్ నాయక్ ,మండల విద్యాధకారి విజయ్ కుమార్, పి.ఆర్ టి.యు మండల అధ్యక్షులు కట్ట రాజమమౌళి నిర్మల్ జిల్లా అధ్యక్షుడు భూక్యా రాజేష్ నాయక్ ,పిట్ట రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికంగా వెనకబడిన కుటుంబాలను ఆదుకోవడమే మన ప్రభుత్వం లక్ష్యం - ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





**రాయపర్తి మార్చి 16 (నవభూమి ):** రాయపర్తి, తొర్రూర్ పెద్దవంగర మండలాలకు చెందిన 104 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 33,93,000 విలువైన సీఎం సహాయనిధి కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రజలకు ఆర్థిక సహాయం అందించడం ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కి, ఎమ్మెల్యే గకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బ్లాక్ మరియు వివిధ మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వికారాబాద్ సిద్దార్థ జూనియర్ కళాశాలలో
## 20 మంది విద్యార్థినుల అస్వస్థత: పట్టించుకోని యాజమాన్యం

- విద్యార్థినులను చూడడానికి వస్తే విచక్షణ రహితంగా సిబ్బంది వ్యవహారం
- ఇదేంటని ప్రశ్నించిన తల్లిదండ్రులకు ఛీవాట్లు పెడుతున్న యాజమాన్యం




**వికారాబాద్, నవభూమి :-** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సిద్ధార్థ జూనియర్ కళాశాల హాస్టల్ విద్యార్థినిలకు 20 మందికి పైగా అస్వస్థతకు గురి కావడం జరిగిందని విద్యార్థినీల యొక్క తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. విద్యార్థినీల తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని సిద్ధార్థ జూనియర్ కళాశాల లేడీస్ హాస్టల్ నందు గత రెండు రోజుల క్రితం 20 మందికి పైగా విద్యార్థినీలకు అస్వస్థత గురి కావడం జరిగిందని ఆరోపిస్తున్నారు. ఫుడ్ పాయిజన్ అయిందా వాటర్ సమస్య వల్ల వచ్చిందా అనే విషయాన్ని తెలుసుకోవాలని వచ్చిన తల్లిదండ్రులకు కూడా హాస్టల్ యాజమాన్యం చివాట్లు పెడుతున్నట్లు పేర్కొన్నారు. ఓ విద్యార్థిని అనారోగ్యము తో కడుపునొప్పితో కళ్ళు తిరిగి పడిపోయిన కానీ పట్టించుకోలేదని కళాశాల యాజమాన్యం పై మండిపడ్డారు. విద్యార్థినిలు అస్వస్థకు గురయ్యారని తల్లిదండ్రులు చూడటానికి వస్తే చివాట్లు పెడుతున్నారని ఆరోపిస్తున్నారు. సమస్య బహిర్గతంగా కాకుండా కళాశాల యాజమాన్యం ప్రయత్నిస్తుందని పేర్కొన్నారు. ఫైనల్ ఎగ్జామ్స్ అయిపోతే సమస్య రాదనే ఉద్దేశ్యముతో ఈ విధంగా కళాశాల యాజమాన్యం ప్రవర్తిస్తుందని ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు ఈ కళాశాల యాజమాన్యంపై స్పందించి విద్యార్థినీలకు తగిన న్యాయం చేకూర్చాలని విద్యార్థినీల యొక్క తల్లిదండ్రులు ఆరోపించారు. పరీక్షల సమయంలో విద్యార్థినిలకు పరీక్ష సమయంలో ఈ విధంగా కావటం దురదృష్టకరమని విద్యార్థినిల యొక్క తల్లిదండ్రులు పేర్కొన్నారు

## స్పీకర్ అంటే బిఆర్ఎస్ నాయకులకు గౌరవం లేదు

- జగదీష్ రెడ్డి శాసనసభ సభ్యత్వం రద్దు చేయాలి
- జగదీశ్ రెడ్డి, కేటీఆర్‌ల దిష్టిబొమ్మల దహనం
- జగదీశ్వర్ రెడ్డి దళిత జాతికి క్షమాపణ చెప్పాలి
- కాంగ్రెస్ పార్టీ నవాబ్‌పేట్ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షులు మీనేపల్లి శివప్రసాద్



**వికారాబాద్ మార్చి 16 నవభూమి ప్రతినిధి-** దళితులంటే బిఆర్ఎస్ నాయకులకు చిన్న చూపు అని కాంగ్రెస్ పార్టీ నవాబ్ పెట్ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షులు మీనేపల్లి శివప్రసాద్ అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీష్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ల దిష్టిబొమ్మలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నవాబ్ పేట్ మండల కేంద్రంలో దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిండు అసెంబ్లీలో అత్యంత గౌరవమైన హోదాలో ఉన్న స్పీకర్ పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడిన జగదీశ్వర్ రెడ్డి ని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడమే కాకుండా శాసన సభ సభ్యత్వాన్ని పూర్తిగా రద్దు చేయాలని అన్నారు. దళిత స్పీకర్ అయినందుకే ఆయనపై అగ్రకులానికి చెందిన జగదీశ్వర్ రెడ్డి చిందులు వేయడం తగదని హెచ్చరించారు. జగదీశ్వర్ రెడ్డి దళిత జాతికి వెంటనే క్షమాపణ చెప్పాలని, లేని ఎడల ఆయనను అడుగడుగునా అడ్డుకుంటామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులకు దళితులు అంటే గౌరవం లేదని మరోసారి అసెంబ్లీలో రుజువయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నవాబ్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, పోలీస్ మధుసూదన్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు తలారి శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యమత్యమే మహాబలం -
## హమీద్ బాబా సైలని బాబా దర్గాలో ఇఫ్తార్ విందు







**దామెర మార్చి 16 (నవభూమి):** దామెర మండలం ఓబులాపూర్ గ్రామ దగ్గరలో ఉన్న సైలని నగర్‌లో వేలాది భక్తులకు పుణ్యప్రదేశంగా భావించబడుతున్నటువంటి సైలని బాబా దర్గాలు శైలని బాబా దర్గా పీఠాధిపతి హమీద్ బాబా ఈరోజు పవిత్రమైన రంజాన్ మాస పర్వదినంలో ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు అందరికీ ఇఫ్తార్ విందుకు ఆహ్వానించి ఇఫ్తార్ విందును సమకూర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు ముస్లిం సోదరులు బాబా అభిమానులు అందరూ భక్తిశ్రద్ధలతో ఐక్యమత్యంతో కులమతాలకు అతీతంగా పాల్గొని సైలని బాబా పీఠాధిపతి హమీద్ బాబా ఇచ్చిన ఇఫ్తార్ విందును స్వీకరించి బాబా గారికి అభినందనలు తెలియజేశారు కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల పరకాల బాలుర వన్ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ లాల్ హాట్కార్

ఆదేశాల అనుసారం ఉపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది. ఇందులో ఉపాధ్యాయులు డి నగేష్ పిఈటి వెంకటరమణ పాల్గొనడం జరిగింది

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి మార్చి 16 (నవభూమి ):** రాయపర్తి మండల కేంద్రానికి చెందిన జనం సాక్షి విలేకరు ముద్రబోయిన శ్రీకాంత్ – నవ్య వివాహం వావిలాల ఫంక్షన్ హాల్లో జరుగగా ఈ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించినఎస్ ఆర్ ఆర్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ నాయకులు, ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, ముద్రబోయిన సుధాకర్, సంధి దేవేందర్ రెడ్డి, గబ్బేట యాకయ్య, ఎల్లస్వామి, కోలా సంపత్, ఎండీ యూసఫ్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి మార్చి 16 (నవభూమి):** రాయపర్తి మండలం మైలారం గ్రామంలో గాడిపెల్లి యాకయ్య కూతురు వివాహ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన.ఎస్ ఆర్ ఆర్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,మరియు పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు

**రామగిరి మార్చి 16 నవభూమి:** సెంటినరీ కాలనీ మార్కెట్ చౌరస్తా లో ఎస్.ఎస్. ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం రత్నాపూర్ తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చలివేంద్రాలు ఏర్పాటు చేయడం మంచి శుభ పరిణామం అన్నారు. వేసవికాలంలో బాటసారిలకు తాగునీరు అందించడం ఒక గొప్ప వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్.వాటర్ ప్లాంట్ నిర్వాహకులు కట్టెకొల్ల ఓదేలు-లక్ష్మీ, కట్టెకొల్ల.వాసు- సాత్విక కట్టెకొల్ల సాయి, తన్నీరు ప్రదీప్, మేకల రాంచందర్, సారంగపాణి, రఘు గౌడ్, పిట్ల రాజయ్య, ఎదుల సది, శంకర్, ఐలవేన చందు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# వాణి పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు





**రామగిరి మార్చి 16 నవభూమి:** ఎంతోమంది విద్యార్థులను వాణి సెకండరీ పాఠశాల ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిందని పాఠశాల ఫౌండర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, చైర్మన్ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఆదివారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని వాణి సెకండరీ పాఠశాలలో అన్యువల్ డే ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల పి ఈ టి బొద్దుల తిరుపతి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు..చిన్నారు లను ఉత్తమ విద్యార్థులు గా తీర్చి దిద్ది దేశానికి అందించాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యార్థినీ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రానించాలన్నారు. విద్యార్థుల చదువు విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని, విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కాకుండా చదువు పై దృష్టి పెట్టి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, విద్యార్థులు సోషల్ మీడియాల కు బానిసలు కాకుండా తగు జాగ్రత్తతో వ్యవహరించాలని సూచించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలన్న, ఉన్నత స్థాయిలో ఉండాలన్న సరే ఉపాధ్యాయులు చెప్పే పాఠాలతో పాటు తల్లిదండ్రుల పెంపకం చాలా ముఖ్యం అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్జీ-3 జియం నరేంద్ర సుధాకర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఆహ్లాదంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ విద్యాసంస్థల ప్రిన్సిపల్ బాపురెడ్డి, వాణి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రావణ్ కుమార్, ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కెటీఆర్ జగదీష్ రెడ్డిల దిష్టిబొమ్మలు దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు

- అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బిఆర్ఎస్ పార్టీ అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటు
- దళితులను గౌరవించని పార్టీ బిఆర్ఎస్
- దళిత స్పీకర్‌ని అధ్యక్షా అని పిలవాల్సి వస్తుందని శాసనసభకు హాజరుకాని కేసీఆర్





**చేగుంట మార్చి 17 (నవభూమి):** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ పై శాసనసభలో అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా శాసనసభ్యుడు జగదీష్ రెడ్డి మరియు కేటీఆర్ దిష్టిబొమ్మలను చేగుంట మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద దహనం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నవీన్ మాట్లాడుతూ శాసనసభలో అసెంబ్లీ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ పై సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకల్ల జగదీశ్ రెడ్డి ఏకవచనంతో మాట్లాడుతూ ఆగౌరవపరిచి, శాసనసభ సంప్రదాయాలను తుంగలో తొక్కినందుకు, జగదీష్ రెడ్డికి మద్దతుగా నిలిచిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేశామని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ మొదటి నుండి దళిత వ్యతిరేక పార్టీ అని తెలిపారు. ఉద్యమ సమయంలో దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి మోసం చేసి కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యారని తెలిపారు. దళితులకు మూడు ఎకరాలు భూమి ఇస్తా అని చెప్పి మోసం చేసింది కెసిఆర్ ని తెలిపారు. ఉపముఖ్యమంత్రిగా ఉన్న తాటికొండ రాజయ్య ని అకారణంగా మంత్రివర్గం నుంచి తొలగించి దళితుల మీద ఉన్న అక్కసును చూపింది బిఆర్ఎస్ పార్టీ అని తెలిపారు.దళితుడైన శ్రీ గడ్డం ప్రసాద్ శాసనసభ స్పీకర్ గా కాంగ్రెస్ పార్టీ నియమిస్తే అధ్యక్షా అని సంబోధించాల్సి వస్తుందని కెసిఆర్ శాసనసభ సమావేశాలకు హాజరు కావడం లేదని తెలిపారు. స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గుంతకల్ల జగదీశ్ రెడ్డిని అసెంబ్లీ నుండి బహిష్కరించడమే కాకుండా అతని యొక్క సభ్యత్వాన్ని రద్దు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ %యా% సెల్ అధ్యక్షులు ఫకీర్ నాయక్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ ఉపాధ్యక్షులు మద్దూరి రాజు యువ నాయకులు సండ్రుగు శ్రీకాంత్ దుబ్బాక అసెంబ్లీ యువజన కార్యదర్శి సాయి కుమార్ గౌడ్ జిల్లా మహిళా నాయకురాలు కురుమ లక్ష్మి సొమ్ల తండ భద్య నాయక్ రాకేష్ రవీందర్ నాయక్ గణ్య నాయక్ భాషా రాజు తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందించిన
# చేగుంట తాజా మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్

**చేగుంట మార్చు 17 నవభూమి –** మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రం మేజర్ గ్రామపంచాయతీ సపాయి కార్మికులు ఎర్ర రమేష్ రాత్రి మరణించిన విషయం తెలుసుకొని తాజా మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు అందించారు అదేవిధంగా చేగుంట పట్టణంలో అమాలి సంఘ సభ్యుడైన రమేష్ దశదిన కర్మకు బియ్యం మరియు ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో చేగుంట గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్ మాజీ వార్డు సభ్యులు ఇరవై యాదగిరి కుర్ర లక్ష్మీనారాయణ ఎర్రబాబు దశరథ తదితరులు పాల్గొన్నారు



# అధికార పార్టీలు రోడ్ల మీదకు రావడం దురదృష్టకరం

## కులం పేరుతో స్పీకర్‌న్ను అవమాన పరిచింది స్వంత పార్టీయే: సర్పంచుల సంఘంనేత రాజిరెడ్డి



**పరిగి,మార్చి 16 (నవభూమి)-** విభిన్న సంస్కృతులకు నిలయంగా జాతీయ బావాలు కలిగిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నాయకుల ఆదేశాలతో ( కాంగ్రెస్ )పార్టీ శ్రేణులు రోడ్ల మీదకు వచ్చి ప్రాంతీయ పార్టీ సభ్యుడు చేసిన వ్యాఖ్యలను ప్రతి పక్ష రాజకీయ పార్టీ పై నిరసన వ్యక్తం చేయడం దిష్టి బొమ్మలు తగల బెట్టడం బహుశా ఇదే ప్రథమం కావొచ్చు అని సర్పంచుల సంగం నేత కె రాజిరెడ్డి అభిప్రాయపడ్డారు. ఆదివారం పరిగి ప్రాంతంలోని పలు మండలాల్లో శాసన సభ స్పీకర్ నీ అగౌరవ పరిచారు అని అధికార పార్టీ తరుపున ప్రతి పక్ష నాయకుల దిష్టి బొమ్మల దహనం వింతగా ఉందన్నారు.శాసన సభలో చర్చలో భాగంగా ఈ సభ ఎవరి స్వంతం కాదు అనే ఉచ్చారణలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి స్పీకర్ ను ఉద్దేశించి ఈ సభ మీ స్వంతం కాదు అని పోరపాటున అన్నందుకు సభ నుంచి మాజీ మంత్రి నీ సస్పెండ్ చేసిన సందర్భంలో చట్ట సభలో అధికార పార్టీ సభ్యులు కులం పేరు ప్రస్థావిస్తూ గౌరవ హెూదాలో సౌమ్యుడిగా ఉన్న స్పీకర్ ప్రసాద్ కుమార్ ని అధికార పార్టీ శాసన సభ్యులు మంత్రులు ప్రసాద్ కుమార్ వ్యక్తిత్వాన్ని నైపుణ్యాన్ని తక్కువ చేసి మాట్లాడం అధికార పార్టీ వారే అవమానపరిచారు అని రాజిరెడ్డి పేర్కొన్నారు. చట్ట సభలో జరిగే ప్రతి విషయాన్నీ అధికార పక్షం రోడ్ల మీదకు తీసుకు రావద్దని రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ పెద్దలకు సూచించారు.

# ఎంగేజ్మెంట్ వేడుకలో పాల్గొన్న పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి మార్చి 16 (నవభూమి ):** రాయపర్తి మండలం మైలారం గ్రామంలో చిర్ర సూరయ్య కూతురు అఖిల - మధు ఎంగేజ్మెంట్ వేడుకలో ముఖ్య అతిధిగా పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన. ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మరియు పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నేతల దిష్టిబొమ్మ దహనం

**పరిగి,మార్చి 16 ( నవభూమి)** వికారాబాద్ జిల్లా,దోమ మండల కేంద్రంలో పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేల పై నిరసన తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు జగదీష్ రెడ్డి, కేటీఆర్ దిష్టిబొమ్మ ను దోమ ఆటో స్టాండ్ చౌరస్తాలో దహనం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవేందర్ రెడ్డి తదితరు పాల్గొన్నారు.



# ఉమ్మడి మండలంలో 108 అంబులెన్స్ సేవలను ఉపయోగించుకోండి

## మండల వైద్య అధికారి డాక్టర్ రాజశేఖర్,, అంబులెన్స్ జిల్లా కోఆర్డినేటర్ రత్నం




**వీపనగండ్ల మార్చి 17 నవభూమి-** వీపనగండ్ల,చిన్నంబావి మండలాల్లోని ప్రజలు అత్యవసర సమయాలలో 108 అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్, 108 అంబులెన్స్ జిల్లా కోఆర్డినేటర్ రత్నం తెలిపారు. ఉమ్మడి మండలంలో ఆయా గ్రామాల్లో ఎవరైనా ఎటువంటి అత్యవసరపరిస్థితి లోనైనా మహిళలకు పురిటి నొప్పులు ( ప్రెగ్నెన్సీ) వచ్చినప్పుడు, వాహన ప్రమాదాలు(యాక్సిడెంట్) జరిగినప్పుడు, పాయిజన్ (పురుగులమందు త్రాగడం)బ్రీతింగ్ గుండెనొప్పి, కొట్టుకొని గాయపడినప్పుడు వంటి సంఘటనలు, అంతేకాక పాము,తేలు,కుక్క కాటు,వాంతులు, షుగర్, బిపి, ఎక్కువైనా, తక్కువైనా పెద్ద ఆసుపత్రులకు వెళ్లి మెరుగైన చికిత్స చేయించుకోవడానికి అంబులెన్స్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ముఖ్యంగా మహిళలు కాన్పు కోసం సొంత వాహనంలో కాకుండా 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు

# కల్వరాల గ్రామంలో చేపలు పట్టడానికి వెళ్లి వ్యక్తి మృతి



**వీపనగండ్ల మార్చి 17 నవభూమి-** వీపనగండ్ల మండల కల్వరాల గ్రామంలో చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందాడు, కల్వరాల గ్రామానికి చెందిన పోచమని నరసింహ వయసు 62 సంవత్సరాలు ఆదివారం రోజున గ్రామంలో నాన్ చెరువులో చేపలు పట్టడానికి వెళ్లి సోమవారం రోజున మృతి చెందారు. తన కుమారుడు పోచమని శ్రీనివాస్ ఫిర్యాది మేరకు కేసు నమోదు చేసి చేస్తున్నట్లు ఎస్సై కే. రాణి తెలిపారు

# గురుకుల ఉద్యోగాల్లో ఉద్యోగం సాధించిన నవ్యకు ఘనంగా సన్మానం



**పరిగి,మార్చి 16 (నవభూమి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము విడుదల చేసినటువంటి గురుకుల ఉద్యోగాలలో పరిగి బ్రాహ్మణ బంధువైనటు వంటి నవ్యకి గురుకులాల్లో సంగీత ఉపాధ్యాయురాలుగా ఉద్యోగం వచ్చినందుకు పరిగి నియోజకవర్గ బ్రాహ్మణ సంఘ ఆధ్వర్యంలో పరిగి లోని హనుమాన్ దేవాలయంలో నవ్యను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బ్రాహ్మణ పరిషత్తు అధ్యక్షులు అరవింద రావు,పరిగి నియోజకవర్గ బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు శంకర్రావు,అధ్యక్షులు కరణం శ్రీకాంత్ రావు, ప్రధాన కార్యదర్శి జోషి శ్రీకాంత్, సిద్ధాంతి అభిరామ్, జోషి వాసుదేవరావు బ్రాహ్మణ మహిళలు పురుషులు పాల్గొనడం జరిగింది.

# సాగునీటి కోసం రోడ్డు ఎక్కిన రైతులు: 100 మీటర్ల చిన్న కాలువ తీయాలన్న పలు గ్రామాల రైతులు





**చేగుంట మార్చి 17 నవభూమి-** సాగునీటి కాలువ కోసం గజ్వేల్ నుండి చేగుంటకి వచ్చే రోడ్డుపైన కసాన్ పల్లి, చందయి పెట్, మాచిన్ పల్లి, పోతన్ పల్లి గ్రామ రైతులు రాస్తారోకో చేయడం జరిగింది, సంఘటన స్థలానికి చేరుకున్న దౌల్తాబాద్ పోలీసులు, ఎస్ఐ ఇరిగేషన్ డిఈ, తోగుట సర్కిల్ ఇన్స్పెక్టర్ తో రేపు మాట్లాడి న్యాయం చేస్తా అని చెప్పడంతో రైతులు ధర్నాను విరమింప చేశారు. అనంతరం రైతులు మాట్లాడుతూ. రామాయంపేట వెల్ కెనాల్ నుండి మా గ్రామాలకు నీళ్ల ఇవ్వండి, మా ఎనిమిది గ్రామాల ప్రజలు బతుకుతారు, అలాగే రామాయంపేట వెల్లే కెనాల్ నుండి కేవలం 100 మీటర్ వరకు చిన్న కాలువ తీస్తే మాకు నీళ్ల వస్తాయి, మేము ఎన్ని సార్లు ఎంపీలకు, ఎమ్మెల్యేలకు, అలాగే అధికారులకు విన్నవించిన ఎవరు పట్టించుకోలేదని అన్నారు. ఇప్పటికైనా జిల్లా మంత్రివర్యులు కొండ సురేఖ, అలాగే దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి దీనిపైన వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన బండి రాజేంద్రప్రసాద్



**రాయపర్తి మార్చి 16 (నవభూమి):** రాయపర్తి మండలం,సన్నూరుజయరాం తండా గ్రామానికి చెందిన బాదావత్ చావలి సీతారాం దంపతుల ఏకైక కుమారుడు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బాదావత్ సురేష్ నాయక్-సీరి వివాహ మహెూత్సవ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బండి రాజేంద్రప్రసాద్ రాయపర్తి పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఉబ్బని నవీన్ రాయపర్తి కో-కో ఆర్డినేటర్ గుగులోతు వెంకన్న మధుకర్, నరేందర్ పాల్గొన్నారు

# బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సంబంధించి అయిత పరంజ్యోతి

**చేగుంట మార్చు 17 నవభూమి-** చేగుంట గ్రామపంచాయతీ సపాయి కార్మికుడు ఎర్ర రమేష్ (32) అనారోగ్యంతో రాత్రి మరణించాడు, విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకుడు, వాసవి క్లబ్ జోన్ చైర్మన్, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు పరంజ్యోతి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ ఎర్ర యాదగిరి, బక్క దశరథం, నాగరాజు, సాయిబాబా, పొట్టి గణేష్, దుర్గయ్య, మైసయ్య, చంద్రయ్య, బాలు, అక్బర్, పాల్గొన్నారు

